# 11

## సంఘము :

# సంఘము మత-శాఖ సంబంధమైనదేనా?

**పదము నిర్వచింపబడి పరిశీలింపబడుతుంది**

**1. "డినామినేషన్" అనేదానికి అర్థమేమి?**

ఎ. పేర్లు పెట్టు లేక నామకరణములు చేయు కార్యములు.

బి. క్రైస్తవ డినామినేషన్‌గా, తెగగా అదే పేరుతో పిలువబడే వ్యక్తుల సమూహము లేక వర్గం.

సి. పేరు పెట్టబడిన లేక రూపింపబడిన ఏదైనా; ఒక బిరుదు; ఒక పేరు, పదవి, లేక పేరు. ప్రత్యేకించి ఒకే విధమైన వ్యక్తుల వర్గానికి యివ్వబడిన నామకరణం (*Webster's Dictionary*).

**2. ఆయా నామకరణ కూటములు ఎప్పుడు నామకరణం చేయబడ్డాయి? అవి ఎప్పుడు ఆర్గనైజ్ చేయబడ్డాయి?** అవన్నీ క్రొత్త నిబంధన కాలంనుండి జరిగినవే.

**3. మత ప్రపంచాన్ని డినామినేషనలిజం ఎలా విభజిస్తుందో చూపు (1 కొరింథీ. 1:12, 13).**

**మతశాఖల పద్ధతి ఆరంభం (నామకరణ కూటముల ఆరంభం)**

**1. వాటి ఆరంభం యొక్క ఒక మూలాన్ని పేర్కొనుము.**

నిశ్చితమైన ఏలుబడి రూపాన్ని తగని విధంగా నొక్కి చెప్పడంవలన. ఉదాహరణ ప్రెస్బిటేరియన్ సంఘం దాని పేరు *presbuteros* అనే గ్రీకు పదంనుండి తెచ్చుకుంది. దానికి అర్థము – ప్రెస్బిటర్స్, లేక పెద్దల ఏలుబడి.

**2. మతశాఖల పద్ధతి యొక్క మరొక మూలాన్ని పేర్కొను.**

కొన్ని సిద్ధాంతాలను తగని విధంగా నొక్కి చెప్పడంవలన. ఉదాహరణలు: బాప్టిస్టులు, బాప్తిస్మంనుండి; పరిశుద్ధత, పరిశుద్ధతపై ఎక్కువ వత్తిడి పెట్టడం వలన; సెవెంత్ డే ఎడ్వంటిస్టులు, సబ్బాతు దినానికి మరియు రెండవ రాకడకు ప్రాధాన్యత యివ్వడంవలన పెంతెకొస్తువారు, పెంతెకొస్తు దినాన జరిగిన ఒక సంభవానికి ప్రత్యేకత యివ్వడంవలన.

**3. నామకరణ కూటములకు మరొక మూలాన్ని పేర్కొనుము.**

ఖ్యాతికెక్కిన మనుష్యులకు తగని గౌరవాన్ని ఆపాదించడంవలన. ఉదాహరణలు: లూథరన్స్, మార్టిన్ లూథర్‌నుండి; వెస్లియన్స్, వెస్లీనుండి; కాల్వియన్స్, జాన్ కాల్విన్‌నుండి.

4. **నామకరణ కూటములకు మరొక మూలాన్ని పేర్కొనుము.**
స్థలము లేక ప్రాంతీయ విభాగాలకు తగని ప్రాముఖ్యత యివ్వడంవలన. ఉదాహరణలు: ఉత్తర దక్షిణ బాప్టిస్టులు; ఉత్తర దక్షిణ మెథడిస్టులు, కంబర్‌లాండ్ ప్రెసిబిటేరియన్స్; ది చర్చ్ ఆఫ్ ఇగ్లాండ్.

## ఆలోచింపవలసిన విషయాలు

1. **ప్రభువు యొక్క సంఘం ముందు చెప్పబడిన ఏ మూలంనుండియైనా వచ్చిందా? అప్పుడు, క్రొత్త నిబంధన సంఘము నామకరణ కూటమైయుంటుందా?**
2. **సంఘాన్ని స్థాపించిందెవరు (మత్తయి 16:18)?**
3. **సంఘానికి శిరస్సు ఎవరు (ఎఫెసీ. 1:21, 22; కొలస్సీ. 1:18)?**
4. **మనుష్యులను వెంబడించేవారిని పౌలు ఎలా ఖండించాడు (1 కొరింథీ. 1:10–13)?**
5. **ఏ పదాలవలన సంఘం వ్యక్తపరచబడింది (మత్తయి 16:18; 1 కొరింథీ. 1:2; 1 తిమోతి 3:15; కొలస్సీ. 1:18; అపొ. 20:28; హెబ్రీ. 12:23; రోమా 16:16)?**
6. **"శరీర సంబంధులని" పౌలు కొందరికి ఎందుకు గురుతు వేశాడు (1 కొరింథీ. 3:3, 4)? అలాటివారందరి విషయంలో, క్రైస్తవ మనోభావం ఎలాటిదైయుండాలి (కొలస్సీ. 2:21, 22)?**
7. **మనుష్యులను వెంబడించేవారిని క్రీస్తు ప్రభువు ఎలా ఖండించాడు (మత్తయి 15:9, 13)?**
8. **ఒకడు నామకరణ కూటమికి చెందినవాడు ఎలా అయ్యుండవచ్చు? ఉదాహరణలిమ్ము.**

## మతశాఖల నామకరణ కూటముల విధానం ఖండించబడింది

1. **భేదములను కలిగించేవారిని ఎలా చూడాలి? ఎందుకు (రోమా 16:17, 18)?**
2. **విభజనలను పౌలు దేనితో జమకట్టాడు (గలతీ. 5:19–21)?**
3. **ఎన్ని ముఠాలుగా కొరింథీయులు విభజింపబడ్డారు (1 కొరింథీ. 1:11, 13)? వారి పరిస్థితిని గూర్చి పౌలు ఏమని చెప్పాడు (1 కొరింథీ. 3:1–4)?**
4. **క్రొత్త నిబంధనలో మత భేదాలను గూర్చి ఎలా పలుకబడింది?**
"శాఖ" లేక "తెగ" అనేది *hairesis* అనే గ్రీకు పదంనుండి వచ్చింది. అది తొమ్మిది సార్లు ఉపయోగింపబడింది. మంచి భావంతో అది ఎన్నడూ ఉపయోగించబడలేదు. ఈ క్రింది లేఖన భాగాలను చదువు: అపొ. 5:17; 15:5; 24:5, 14; 26:5; 28:22; 1 కొరింథీ. 11:19; గలతీ. 5:20; 2 పేతురు 2:1.

ఎ. ఇది "తెగ," "వర్గము," "మత భేదమని" తర్జుమా చేయబడింది.
బి. మత భేదమని దూషింపబడినప్పుడు పౌలు ఏమి చెప్పాడు (అపొ. 24:14)?
సి. తెగలవారు అపొస్తులులను ఎలా (ట్రీట్ చేసాడు) తలంచారు (అపొ. 5:17, 18, 40)?